విశాలాంధ్ర కృష్ణా జిల్లా

విప్లవ సారధి లెనిన్‌కు రెడ్ సెల్యూట్

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం సీపీఐ కార్యాలయంలో సోమవారం కార్మిక వర్గనేత విప్లమార్గాన్ని చూపిన లెనిన్ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత కార్మిక నాయకుడు యర్రంశెట్టి ఈశ్వరరావు లెనిన్ చిత్రాన్ని పటానికి పూలమాలవేసి అలంకరించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి లెనిన్ శ్రామిక ప్రజా బహుల్యం కలలను వాస్తవం చేయడానికి చివరి వరకు ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. ఆయన అందించిన అనుభవం నుంచి ఇప్పటి పార్టీలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్షాల ఉద్యమాన్ని నేడు బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదానికి ఆయన రచనలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, గుర్రందుర్గారావు, లక్ష్మి, రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త డీవీఆర్‌కు పుస్తకాలు బహూకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రముఖ విద్యావేత్త డి.వి.ఆర్‌కు విశాలాంధ్ర పుస్తక సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి సంపుటులను మార్క్సిజాన్ని సంబంధించిన సాహిత్యాన్ని వారం ఆయన నివాసంలో కలిసి పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా డివిఆర్ మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది జీవితంలో చాలా ముఖ్యమైన భాగమని, ఈ విధముగా పుస్తకాలు చదవడం వల్ల మనలో మేదో సంపది పెరుగుతుందని, దీనివల్ల నలుగురికి మంచి చేయాలని ఆలోచనతోపాటు సమాజంలోని నడక అలవడుతుందని ఆయన అన్నారు. సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు, యర్రం శెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు పుస్తకాలను బహుకరించిన వారిలో ఉన్నారు.

కృష్ణాజిల్లాలో నామినేషన్ల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: సాధారణ ఎన్నికలు 2024 కు సంబంధించి సోమవారం నాలుగవ రోజు మొత్తం 31 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి సింహాద్రి చంద్రశేఖర రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, గూడవల్లి వెంకట కేదారేశ్వర రావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, దేవమణి దేవరపల్లి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు గన్నవరం అసెంబ్లీ స్థానానికి కలపర్తి భాస్కరరావు, జై భీమ్రావు భారత్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, కొర్రపోలు శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు. గుడివాడ అసెంబ్లీ స్థానానికి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు, కొడాలి నాగేశ్వరరావు చిన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు, నల్లగంచు వెంకట రాంబాబు, జాతీయ జనసేన పార్టీ తరపున ఒక నామినేషన్, రేమల్లి నీలకాంత్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, రాము వెనిగండ్ల, టిడిపి తరఫున ఒక సెట్ నామినేషన్, హేమంత్ కుమార్ అల్లూరి, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ వేశారు. పెడన అసెంబ్లీ స్థానానికి జమదగ్ని రాజులపాటి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సేనాపతి గోపి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సొంటి నాగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి తరఫున ఒక సెట్, కాగిత శిరీష టిడిపి తరఫున ఒక సెట్ నామినేషన్, ఈడే కాశీ విశ్వేశ్వరరావు బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ వేశారు. మచిలీపట్నం అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పేర్ని వాకాసాయి కృష్ణమూర్తి ఒక సెట్ నామినేషన్, సొదాడ బాలాజీ, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, చితపల్లి మనోహర్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, కోన నాగార్జున, భారత చైతన్య యువజన పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ వేశారు. అవనిగడ్డ అసెంబ్లీ స్థానానికి బుద్ధ ప్రసాద్ మండలి జనసేన పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు వేశారు. పామర్రు అసెంబ్లీ స్థానానికి అనిల్ కుమార్ కైలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, జ్ఞానమణి కైలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, బాబు రాజేంద్రప్రసాద్ రాయవరపు, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ వేశారు. పెనమలూరు అసెంబ్లీ స్థానానికి పచ్చిపాల కనక దుర్గారావు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, రాము గోగం స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సోము మహేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

కొడాలి నాని, వెనిగండ్ల రాము నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి, తాజా, మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని) తన సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, సినియర్ నాయకులు మండలి హనుమంతరావు, బూసి ప్రకాష్, పాలేటి చంటిలతో కలసి గుడివాడ నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థిగా ఒక సెట్టు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారిణీ పద్మావతికి నామినేషన్ పత్రాలను అందజేసారు.టిడిపి అభ్యర్థి వెనిగండ్ల నామినేషన్‌ను అయన సతీమణి సుఖదా ఒక సెట్ట్ అందజేశారు. గుడివాడ నియోజకవర్గ అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా వెనిగండ్ల రాము తన నామినేషన్ పత్రాలను అయన సతీమణి వెనిగండ్ల సుఖదా సోమవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఎన్నికల అధికారి పద్మావతికి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము తరుపున అయన భార్య సుఖదా, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎఫ్ఎస్ అధికారి కాకోల్లు భస్మకారరావులు నామినేషన్ పత్రాలను అందజేసారు.

అవనిగడ్డ దద్దరిల్లేలా మండలి నామినేషన్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ దద్దరిల్లేలా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని కూటమి నేతలు అన్నారు. సోమవారం ఉదయం నుండి నియోజకవర్గంలోని 6 మండలాల నుండి జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో అవనిగడ్డ తరలిరావడంతో అవనిగడ్డ గాంధీక్షేత్రం నుండి సాయి బాబా గుడి వరకు ఇసుక వేసే రాలంనంతగా తరలివచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలో మండలి బుద్ధప్రసాద్, తన సతీమణి విజయలక్ష్మి కూటమి నేతలను వెంట పెట్టుకుని నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

అట్టహాసంగా కాగిత నామినేషన్

విశాలాంధ్ర-పెడన: వేలాదిగా తరలివచ్చిన అభిమానుల కోలా హలం, కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య పెడన అసెంబ్లీ నియోజకవ ర్గానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాగిత కృష్ణ ప్రసాద్ సోమ వారం నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీ బాలసౌరి టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బూరగడ్డ. వేద వ్యాస్,ల సమక్షంలో ఆయన తన నామినేషన్ పత్రాలను ముడా వైస్ చైర్మన్, రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణకు సమర్పించారు. అనంతరం ఆయన అక్కడ నుండి ఎంపీ బాలశౌరి కుమారుడు వల్లభనేని. అనుదీప్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల్ రావు, నియోజకవర్గ పరిశీలకుడు సాధన బోయిన ఏడుకొండలు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్, ఆ పార్టీ నాయకురాలు మట్టా. శివ పావని, బిజెపి నాయకుడు మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, కొండలరావు, జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్, తదితరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి ప్రధాన రహదారుల మీదుగా ఆర్. ఒ కార్యాలయానికి చేరుకుని అక్కడ నామినేషన్ దాఖలు చేశారు.

CHANGE OF NAME

I, Kantheti Phani Kumar (Old Name) S/o. K. Subhash Chandra Bose, D.No. 16/40-A, Satyanarayanapuram, Gudivada - 521301, Krishna Dist, A.P. I, Declear that I, have changed my name as **KANTETI PHANI KUMAR (New Name),** Here after my name is known and called as **KANTETI PHANI KUMAR**

కార్మికుల వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పారిశుద్ధ్య కార్మికుల జీవితాలతో అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు అధికారులను నిలదీశారు. స్థానిక నగరపాలక సంస్థ ఎదుట సోమవారం ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనలు, పండగ బోనస్ వెంటనే చెల్లించాలని, అధికారుల నిర్లక్ష్యంతో కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు స్పందించి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో కార్మికులకు మార్చినెల వేతనం చెల్లించారని, మచిలీపట్నంలో కార్మికులకు వేతనం, బోనస్ చెల్లించకపోవడం దుర్మార్గమని, కార్మికుల వేతనాలు కేవలం అధికారుల నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు స్పందించి వెంటనే వేతనాలు చెల్లించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ కార్మికుల పెండింగ్‌లో ఉన్న మార్చి నెల 21 వేల వేతనం, సంక్రాంతి పండగ బోనస్‌తో కలిపి రూ. 1,000 ఇవ్వాలి, మరణించిన 15 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులు డిమాండ్ చేశారు. అనంతరం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ రాజును కలిశారు. ఈ కార్యక్రమంలో కర్నాటి అర్జున్‌రావు, బోయిన గోపి, గుర్రం దుర్గారావు, ఎస్. వెంకటేశ్వరరావు, రాజు, వీరమ్మ, కుమారి, తాడిశెట్టిరామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, మున్సిపల్ యూనియన్ కమిటీ సభ్యులు వై విజయ, సంఘం రెడ్డి కోటేశ్వరరావు, సిహెచ్ వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-గన్నవరం : సీపీఐ, కాంగ్రెసు బలపరిచిన సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరవును గెలిపించండి అని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు కోరారు. ఈ నెల 23వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు గన్నవరంలో సీపీఐ కాంగ్రెసు కూటమి సీపియం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరవు నామినేషన్ సందర్భంగా కాంగ్రెసు, సీపీఐ, సీపీఎం నాయకులు కార్యకర్తలు సానుభూతి పరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాసుదేవరావు కోరారు.

కాంగ్రెస్‌తోనే సుపరి పాలన : నాగరాజు

విశాలాంధ్ర-పెడన : సుపరి పాలన అందించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శొంఠి. నాగరాజు అన్నారు. కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. డాక్టర్ సిహెచ్ అప్పారావు, లింగాల సుధాకరరావు, నందం శ్రీనివాసరావులతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పి వెంకటరమణ సమర్పించారు. తోలుట బస్టాండ్ సెంటర్లో ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. 24వ తేదీ సాయంత్రం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల పెడనకు రానున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ కళావేదికకు మరమ్మతులు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులోని ఎన్టీఆర్ కళావేదికకు కళావేదిక నిర్మాణ దాత, ప్రముఖ కళాకారుడు బోలెం రామారావు మరమ్మత్తులు చేపట్టారు. కళావేదిక ప్లాట్ ఫాం ఫ్లోరింగ్ దెబ్బతినటంతో డ్రిల్లింగ్ చేసి పై పెచ్చులు తొలగించిన అనంతరం రెండంగుళాల మేర ఫ్లోరింగ్ వేయించారు. మంగళవారంతో పనులు పూర్తవుతాయని దాత రామారావు తెలిపారు.

మండలంలో 6,325 మందికి ఉపాధి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో సోమవారం నిర్వహించిన ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనుల ద్వారా మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో 6 325 మంది కూలీలు ఉపాధి పొందినట్లు ఏ.పీ.వో.కే.లక్ష్మీరెడ్డి తెలిపారు. ఈ కూలీలు 191 పంట బోదులు, డ్రైనుల పూడికపనులను నిర్వహించినట్లు వివరించారు.

భారత మహిళా మండలి సభ్యులకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళాపోషిణి, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై మహిళా మండలి కమిటీ సభ్యురాండ్రకు ఆత్మీయ సత్కారం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులు రుక్తల శ్రీలక్ష్మీదేవి, సూర్య కామేశ్వరి, ఉపాధ్యక్షులు, కోశాధికారి తాడువాయి శకలేఖ, కె సబిదేవి, సభ్యులు ఆర్ ఉమాదేవి, జీవిఎల్‌ఆర్ కుమారి, దివ్యవాణి, వసంతకుమారి, ఉమాదేవి, రత్నలక్ష్మి, సాయిలక్ష్మి లకు ఆత్మీయ సత్కారాలు జరిగాయి. కార్యక్రమాన్ని చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించారు. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, తటవర్తి సూర్యనారాయణ, శింగంశెట్టి చంద్రశేఖర్, బివి వీరభద్రరావు తదితరులు మాట్లాడుతూ మహిళాభ్యుదయమే దేశ ప్రగతికి సోపానమని, సంస్కృతి సంప్రదాయాల వికాసం మహిళలతోనే సాధ్యమని, సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమైనదని, అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ప్రగతి పథాన దూసుకు వెళుతున్నారన్నారు.

ప్రజల డేటా లీక్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత,భద్రంగా అత్యంత గోప్యంగా ఉండవలసిన ప్రజల డేటా మొత్తం విచ్చలవిడిగా చేతులుమారుతుందని దీనికి సంబంధించిన డేటా లీక్ ఆధారాలు వివరాలు తన దగ్గర ఉన్నాయని వైస్సార్సీపీ కార్యకర్త,నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కామినీ విష్ణు వర్ధన్‌రెడ్డి అరోపించారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను14 సంవత్సరాలుగా వైస్సార్సీపీ కార్యకర్తగా ఉన్నానని డేటా లీక్ సంబంధించిన వివరాలను అందరి కన్నాముందుగా గుర్తించి సీఎం జగన్‌కు పూర్తి వివరాలతో లేఖ రాసిన స్పందనలేదన్నారు.ఈ విషయం బయటకు వస్తే ఒక వైస్సార్సీపీ అభిమానిగా , కార్యకర్తగా పార్టీకి నష్టం జరుగుతుంది అని, అలా పార్టీకి నష్టం జరగకుండా ఉండటానికి అలాగే ప్రజలు ఆ డేటా లీక్ వల్ల బాధితులు కాకూడదని పార్టీ పెద్దలను కలిసి వివరించి వాళ్ళు బాధ్యతగా నడుచుకొవాలని కోరినా స్పందించలేదన్నారు.విసుగు చెంది తాను ఈ నెల 18న దగాపడ్డ పార్టీ కార్యకర్తగా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయటం జరిగిందన్నారు. ఈ డేటా లీక్‌కు కారణం వైస్సార్సీపీ పార్టీ ఆయా కంపెనీలతో లాలూచీపడటమే కారణమన్నారు. పార్టీ నాయకులకు,అధ్యక్షులు జగ్మోహన్‌రెడ్డి కి డేటా లీక్ గురించి ఛాలెంజ్ చేస్తూన్నా తాను గనుక డేటా లీక్ ను ఆధారాలతో చూపిస్తే ప్రజలకు క్షమాపణలు చెప్పి, జరిగిన తప్పుకి తగిన బాధ్యత వహిస్తూ ఎన్నికల నుండి విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

'మండలి' నామినేషన్‌కు తరలిన జనం

విశాలాంధ్ర-కోడూరు : అవనిగడ్డ నియోజక వర్గ శాసనసభ స్థానానికి జనసేన పార్టీ ,తెలుగుదేశం పార్టీ ,భారతీయ జనతా పార్టీ ల కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం అవనిగడ్డ నందు నామినేషన్ వేసే కార్యక్రమానికి కోడూరు మండల జనసేన పార్టీ ,తెలుగుదేశం పార్టీ ,భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,సానుభూతిపరులు కోడూరు నుండి అవనిగడ్డ కారులు, మోటరు బైకులతో భారీగా తరలివెళ్ళారు.

విద్యలో దిగజారుతున్న కృష్ణాజిల్లా

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : విద్యలవాడ విజయవాడ అన్న నానుడిని నిజం చేస్తూ జిల్లాల విభజనజరగకముందు అగ్రస్థానంలోకొనసాగుతున్న కృష్ణాజిల్లా, విడిపోయిన తర్వాత అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల అసాంఘిక కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో ఉండగా, విద్యలో 11వ స్థానానికి దిగజారిపోయింది. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న జిల్లా విద్యాశాఖ సిబ్బందిపైపట్టుకోల్పోవడంవల్ల అనేక పాఠశాలల పై పేరెంట్స్ నుంచి ఫిర్యాదులువచ్చినా, తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం, మేమేం మాట్లాడినా, ఏమిచేసినాఎవరుఏమి చేయరు అనే ధీమాతో, పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది వ్యవహారంతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయి. పర్యవేక్షణ జరుపవలసిన జిల్లా విద్యాశాఖ అధికారిణీ నిర్లక్ష్య ధోరణి కిందిస్థాయి సిబ్బందికి వరంగా మారిందని చెప్పుకోవచ్చు. జిల్లాలో పాస్ పర్సంటేజ్ ఉయ్యూరు 89.89%, గుడివాడ 89.92%, మచిలీపట్నం 90.30గా, ఓవరాల్ గా జిల్లా 90.05%తో రాష్ట్రంలో 11వ స్థానంలో నిలిచింది.

'పది' ఫలితాల్లో విశ్వభారతీ ప్రభంజనం

విశాలాంధ్ర-గుడివాడ : పదివ తరగతి పరీక్షలలో విశ్వభారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రభజనం కోనసాగిందని పరీక్షలు రాసిన 929 ఉత్తీర్ణులై నూటికి నూరుశాతం విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 929 మందిలో అత్యధిక మార్కులు కె.రాహుల్ 595, టి.బాలహాసిని 592, జి.సాయిసత్యరామ్ శరవణ్‌లు 590, సాధించినట్లు అయన తెలిపారు.

మొవ్వ మండలంలో ప్రైవేట్ పాఠశాలల హవా

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన నాలుగు పాఠశాలల్లో రెండు పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ-1,2.లు ఎస్.శివ శంకర్, కే శ్రీలక్ష్మి ప్రకటించారు. కూచిపూడి లోని వేదిక్ శ్రీ మేధా హై స్కూల్లో హాజరైన 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని స్కూల్ ఫస్ట్ గా టి హేమలత 525 మార్కులు నిలిచిన ట్లువివరించారు. కాజ గుడ్ షెపర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 14 మందికి 12 మంది పాసే 86% ఉత్తీర్ణత సాధించినట్లు, పాఠశాల విద్యార్థిని వై మౌనిక 573 మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల మండల స్థాయి విజేతలు

మొవ్వ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో ఉత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులలో మొదటి స్థానాన్ని మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని బందారు నిఖిత 600 మార్కులకు 580 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మండలంలో మొదటి స్థానాన్ని సాధించి పలువురి ప్రశంసలు పొందింది. అలాగే రెండో స్థానాన్ని పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృతోన్నత విద్యా లయం విద్యార్థి ఆత్మకూరి శ్యాం సుందర్ 600 మార్కులకు 568 సాధించి పొందాడు. మూడవ స్థానాన్ని కాజ శ్రీ పేకేటి నర్సారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పి సత్య ప్రకాష్, తాతా ఫణి జగన్ ఇద్దరు 600కు 565 మార్కులు సాధించి నిలిచారు.

చల్లపల్లి మండలంలో 96 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-చల్లపల్లి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి మండలం 96 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో మొత్తం 876 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 838 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 373 మందికి గాను 337 మంది ఉత్తీర్ణులై 90శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు 503 మందికి గాను 501 మంది ఉత్తీర్ణులై 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.అంకిత 575 మార్కులు, చల్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన షేక్ షహనాజ్ బేగం 566 మార్కులు సాధించారు. ప్రవేట్ పాఠశాలల విభాగంలో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థిని కె.భవజ్ఞ సాయి 597 మార్కులు సాధించి చల్లపల్లి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపీడీవో ఎస్. నాగలక్ష్మి, ఎమ్మీయివోలు జీవిఎస్ బి.గోపాల్, పి.వెంకటేశ్వరరావులు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో మండల ప్రథమ స్థానం 'కొడాలి'

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మండల ప్రథమ స్థానం కపిలేశ్వరపురం ఉన్నత పాఠశాల కు చెందిన కొడాలి హేమ కృష్ణ (570) సాధించినట్లు ఎమ్మీఇ 1 ఐ.పద్మారాణి తెలిపారు.సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల లో కపిలేశ్వరపురం పాఠశాల విద్యార్థులు మండల ప్రథమ, తృతీయ స్థానం పొందగా ద్వితీయ స్థానం లో చోరగుడి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారని తెలిపారు.కాగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడంకి-ప్రేమ్ కుమార్ (558) కపిలేశ్వరపురం - కె.హేమకృష్ణ(570), యం.ఉజ్వల(568), హనుమంతపురం- బంద్రపల్లి అభి(488) పమిడిముక్కల - ఎస్.సంహిత(518) అగినపర్రు - కె.అను(452) మేడూరు - ఎన్.గోపాలకృష్ణ(532) చోరగుడి-పరసా రాజశ్రీ (569) ఐనపూరు - యు.ఎల్.అన్నపూర్ణ(484) జీసస్ పాఠశాల - వి.ఎ.సత్యనారాయణ(558) మార్కులు సాధించగా అగినపర్రు, ఐనపూరు పాఠశాల లు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత కు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు లను ఎమ్మీఇ 1 పద్మారాణి, ఎమ్మీఇ 2 శ్రీనివాస్ లు అభినందనలు తెలిపారు.

కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించ్చారు .సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ విద్యార్థులైన వి ఎన్ ఎల్ శ్రీ విద్య 600/ 591 మార్కులు ,వి శ్రీ లక్ష్మి ,జె శ్రీ కృష్ణ తేజస్ 586 ,సిహెచ్ వి సుబ్రమణ్యం 585 ,కె శైలు 582 ,వి లక్ష్మణ తేజ 580 ,మార్కులు సాధించరాని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు .మొత్తం పాఠశాలలోని149 మంది పదవతరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 145 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ ,ముగ్గురు విద్యార్థులు సెకండ్ క్లాస్ వచ్చారన్నారు .550 మార్కులు పైబడిన విద్యార్థులు 30 మంది ,500 ల మార్కులు పైబడిన విద్యార్థులు 77 మంది విజయం సాదించారన్నారు.

కూచిపూడి, నిడుమోలు హైస్కూల్స్ నూరు శాతం ఉత్తీర్ణత.

విశాలాంధ్ర-కూచిపూడి : ఈఏడాది మార్చి 18 వ తారీకు నుంచి ఏప్రిల్ 2వ తారీఖు వరకు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా పరిషత్ హై స్కూల్స్ అయిన కూచిపూడి, నిడుమోలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించింది. పదవ తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం నాడు విడుదలైన సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల ఉత్తీర్ణతనువెల్లడించారు. దీనిలోనే కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో 29 మంది పిల్లలకు 29 మంది పిల్లలు పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెమ్మాని శేష సాయి కుమార్ తెలిపారు.

అక్రమ మద్యంపై 250 కేసులు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణాజిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఏఎస్పీ జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, కృష్ణా జిల్లాలో పనిచేస్తున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల అధికారుల మధ్య సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీమాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ఎలక్షన్ కోడ్ అమలు అయిన రోజు నుండి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నాటు సారాయి తయారీ, అక్రమ మద్యం అమ్మకం దారులపై దాడులు నిర్వహించి సుమారు 250 కేసులు నమోదు చేసి 248 మందిని అరెస్టు చేశామని, 285 లీటర్ల నాటు సారాయిని, 4150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం, చేసి 582 లీటర్ల అక్రమమద్యాన్ని స్వాధీనం చేసుకుని, సుమారు 8,40,000 విలువ గల అక్రమ మద్యం, నాటు సారాయిని సీజ్ చేశామని, సుమారు 220 మందిని బైండోవర్ చేశామన్నారు. తదుపరి రిమోట్ మరియు స్లమ్ ఏరియాలోని గవర్నమెంట్ రిటైల్ అవుట్లెట్లు యొక్క మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మరియు ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా లిక్కర్ డంపులు గుర్తించినచో అట్టి సమాచారాన్ని ఎస్ ఈ బి కి తెలపాలన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తీసుకుంటున్న తగు చర్యల గురించి వివరిస్తూ ఎన్నికల కోడ్ అమలు అయిన రోజు నుండి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి దాడుల్లో సుమారు 92,198 రూపాయలు విలువ గల అక్రమమద్యాన్ని సీజ్ చేసినామని, గవర్నమెంట్ రిటైల్ అవుట్లెట్ లోని స్టాక్ అమ్మకాలపై దృష్టి సారించామని, ప్రస్తుత ఎన్నికల దృష్ట్యా ఒక వ్యక్తికి ఒక్క బాటిల్ చొప్పున మాత్రమే అమ్మకాలు జరుగుతున్నామని, అలాగే ఏదైనా గవర్నమెంట్ రిటైల్ అవుట్లెట్ అమ్మకాలు 30% కన్నా ఎక్కువగా ఉంటే వాటి వివరాలను సేకరించి వాటిపై ప్రత్యేక నిఘ ఉంచుతామన, అట్టి వివరాలు ఎస్సీబీ డిపార్ట్మెంట్ వారికి తెలియజేస్తామని, ఏదైనా బెల్ట్ షాప్ కేసులో సేల్స్ మెన్ గాని సూపర్వైజర్ గాని ఉన్నట్లయితే వారిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేస్తామని తెలియజేసినారు. అలాగే ఏదైనా లిక్కర్ డంప్ ఉన్నట్లయితే అట్టి సమాచారాన్ని ఎస్ ఈ బి డిపార్ట్మెంట్ వారికి తెలపాలన్నారు. ఏసీ విజిలెన్స్ మాట్లాడుతూ మరియు బార్ అండ్ రెస్టారెంట్లపై నిరంతరం నిఘా ఉంచుతూ వాటి రికార్డులను పరిశీలిస్తున్నామని వాటీ అమ్మకాలు మరియు రికార్డులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపినారు. అధికారులు మాట్లాడుతూ, మద్యం తయారీ మరియు సరఫరా లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జి గంగాధర్‌రావు, జి పాండురంగారావు, కే అశోక్ కుమార్, బి ఎన్ వి లక్ష్మి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, బి ఆర్ కే డిస్టలరీస్, దుర్గాప్రసాద్, ఐఎంఎల్ డిపో, గుడివాడ జి సత్యనారాయణ రావు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, మచిలీపట్నం. జి మురళి కృష్ణారావు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఇంటిలిజెన్స్. జె శ్రీనివాస్ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ డిటిఎఫ్, మచిలీపట్నం. ముత్యాలరావు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, ఏసీ విజిలెన్స్ ఏలూరు పాల్గొన్నారు.

90 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-అవనిగడ్డ : 10వ తరగతి ఫలితాల్లో మండలంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎం.ఇ.ఓ ఎస్ శివశంకర్‌రావు చెప్పారు. సోమవారం 10 వ తరగతి ఫలితాలను విడుదల చేయగా విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 58 మంది విద్యార్థులు మార్చి నెలలో జరిగిన 10 వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని కన్నా పల్లవి 586 మార్కులు సాధించిందన్నారు. ప్రగతి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 13 మంది హాజరు కాగా 13 మంది ఉత్తీర్ణత సాధించారని, బి భాషిత 586 మార్కులు సాధించిందన్నారు. ఎన్.ఆర్.ఐ వికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 20 మంది పరీక్షకు హాజరు కాగా 17 మంది ఉత్తీర్ణత సాధించి 85 శాతం ఉత్తీర్ణత సాధించగా మోదుమూడి ఆదిత్య నాగ శ్రీకర్ 589 మార్కులు సాధించారన్నారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 17 మంది పరీక్షకు హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణత సాధించి 88 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మారుతీనగర్ శ్రీచైతన్య విజయభేరి

టెన్త్ ఫలితాల్లో కమలినీ రాజ్ జిల్లా ఫస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టెన్త్ ఫలితాల్లో విజయవాడ ఏలూరు రోడ్డు మారుతీనగర్‌లోని శ్రీచైతన్య విజయ భేరి మోగించింది. జిల్లాలోనే మొదటి స్థానం కైవసం చేసుకుంది. పదోవ తరగతి చదువు తున్న విద్యార్ధినీ కమలినీ రాజ్ కు 600 మార్కులుగాను 597 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానం దక్కించుకుంది. ఫలితాల్లో ఎంతో కృషి చేసిన విద్యార్ధినీ, విద్యార్ధులకు స్కూల్ యజమాన్యం అభినందనలు తెలియజేశారు. స్కూల్ ప్రాంగణంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. విజయం సాధించిన విద్యార్ధులకు అభినందలు తెలిపారు. అనంతరం స్కూల్ ఐజీయం మురళీకృష్ణ మాట్లాడుతూ తమ స్కూల్ ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్న విద్యావిధానం వలనే ఈ ఫలితాలు సాధించామని తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్ధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్‌బాబు, ప్రిన్సిపాల్ సుజన, డీన్ మీనాచారి, సీ ఇన్‌ఛార్జ్ పవన్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇటీవల జరిగిన 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన గిరిజన పాఠశాల విద్యార్ధులను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం అభినందించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలల నుంచి 259 మంది విద్యార్ధులు హాజరు కాగా వారిలో 219 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో 69 మంది బాలురకు 57 మంది, 190 మంది బాలికలకు 162 మంది 84.56 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. జిల్లాలోని ఏ కొండూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, జగ్గయ్యపేట, విసన్నపేటలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలల నుంచి 69 మంది పరీక్షకు హాజరు కాగా 57 మంది, నందిగామ, కొండపల్లి, మైలవరం, కొండపర్వ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలల నుంచి 190 మంది పరీక్షకు హాజరు కాగా 162 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

బెజవాడ రాజారావు హైస్కూలులో 96 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పదోవ తరగతి ఫలితాల్లో విజయవాడ విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్ 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు పేర్కొన్నారు. స్కూల్ నుంచి 49 మంది హాజరు కగా 47 మంది ఉత్తీర్ణులై 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. షేక్. జారా తబసుం 551 అత్యధిక మార్కులు సాధించగా, 549 మార్కులతో ధారావతు విఖిత్ సాయి కిరణ్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. 544 మార్కులతో రంగాల హరిప్రియ తృతీయ స్థానంలో ఉన్నారు. 500 పైగా మార్కులు 12 మంది విద్యార్థులు, ఫస్ట్ క్లాస్ మార్కులు 40 మందికి, సెకండ్ క్లాసులో 7 విద్యార్థులు ఉన్నారని తెలియ చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియ చేశారు. సబ్జెక్టుల వారిగా ఇంగ్లీష్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మ్యాథ్స్ లో పిళ్ళా పార్థ సాయి ఫణీంద్ర, యం. జశ్వంతో 100 మార్కులు సాధించినట్లు తెలియ చేశారు. గత ఏడాది పోల్చితే ఈ ఏడాది స్కూల్ ఉత్తీర్ణత 18శాతం పెరిగిందన్నారు. 500 మార్కులు పైగా సాధించిన వారు గత సంవత్సరం 9 మంది ఉండగా, ఈ సంవత్సరం 12 మంది ఉన్నారన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బాణా సంచా కాల్చి విద్యార్థులు సందడి చేశారు.

సీపీఐ , సీపీఎంలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి

బొర్రా కిరణ్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-మైలవరం: ఎన్డీఏ కూటమి సీపీఐ, సీపీఎం పార్టీలు, లౌకిక శక్తులు బలపర్చిన మైలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్‌ను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంపత్‌కుమార్‌కి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి నుండి నాయకులతో కలసి ర్యాలీగా మైలవరం చేరుకొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు సీహెచ్ కోటేశ్వర రావు, పగడాల వీరాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్ది రమేష్, మైలవరం నియోజకవర్గ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చింతల శివ, లింగాల పార్వతి, సీహెచ్ సుధాకర్,యూనియన్ నాయకులు రమేష్ మరియు స్థానిక కాంగ్రెస్స్ పార్టీ నాయకులు మాజీ రాష్ట్ర ఆర్టీఏ కమిషనర్ లామ్ తాంతియా కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ సభ్యులుగా అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొర్రా కిరణ్ ను చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్ ప్రతిపాదించి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కి ఇచ్చారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ అభ్యర్థి అభ్యర్థి బొర్రా కిరణ్, సిపిఎం పగడాల వీరాంజనేయులు, సీపీఐ బుద్ది రమేష్, కాంగ్రెస్స్ పార్టీ నాయకులు లామ్ తాంతియా కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో శీలం రామకృష్ణ,అక్కల ప్రసాద్, దోసపాటి గిరి, రాగాల రాము, జమలాపురపు రాంబాబు, అబ్దుల్ కలామ్, బేబీ సరోజని దీపికా, డి శ్రీనివాసరావు, చెరుకూరి హరికృష్ణ, పిట్టల నాగేశ్వరరావు మరియు ఇండియా కూటమి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

అవినీతిపరుల నుంచి నగరాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: అవినీతిరులు, కబ్జాకోరు నాయకుల నుంచి విజయవాడ నగరాన్ని కాపాడుకోవాలని సీపీఐ, కాంగ్రెస్ బలపర్చిన సీపీఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సీహెచ్.బాబూరావు అన్నారు. 29వ డివిజన్ మధురానగర్‌లో సోమవారం ఆయన సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. మధురానగర్, నేతాజీ కాలనీ, కొబ్బరి తోట సాయిబాబా కాలనీ, కాలవ కట్ట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. అనేకచోట్ల స్థానిక ప్రజలు పూలదండలతో స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి మద్దతు తెలిపారు. ప్రజల నుండి అపూర్వమైన స్పందన వ్యక్తం అయింది. ఈ సందర్భంగా బాబురావు, సీపీఐ నేత కేవీ.భాస్కరరావు తదితర నేతలు మాట్లాడుతూ...... అభివృద్ధిని విస్మరించి అవినీతిపై దృష్టి పెట్టిన నేతలను తిరస్కరించాలన్నారు. మధురానగర్ ప్రాంతాన్ని తిరోగమంలో నెట్టిన నేతలకు బుద్ధి చెప్పాలన్నారు. పప్పుల మిల్లు వద్ద రైలు గేటుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, బ్రిడ్జి ప్రతిపాదనలు పట్టించుకోలేదన్నారు. వ్యాపా రాలు పడిపోయాయి, ఇళ్లకు అద్దెకు రావడానికి భయపడుతున్నారని చెప్పారు. ఇళ్లన్నీ ఖాళీగా ఉండి ఇంటి యజమానులు పన్నులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారన్నారు. విజయవాడ నగరంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా నిలిచేది సీపీఎం, కమ్యూనిస్టులే అన్నారు. బాబురావు గెలిపించటం ద్వారా మధుర నగర్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకొద్దాం అన్నారు. పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చి బ్రిడ్జిని పూర్తి చేసుకుందామని, నీటి మీటర్లను మళ్ళీ రాకుండా అడ్డుకుందామని, రిజిస్ట్రేషన్లు, పట్టాలు సాధించు కుందాం అని వివరించారు. ప్రచార కార్యక్రమంలో సీపీఎం నేతలు బి.రమణరావు, ఎన్ శ్రీనివాస్, పి కృష్ణమూర్తి, వై. కృష్ణ, చిన్న, విజయ, శశి, ప్రవీణ్ , కళ్యాణ్, షకీలా, ఆశ, జెట్టి వెంకటేశ్వరరావు, ఆనందరావు, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఉన్నం కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-ఎ కొండూరు(గంపలగూడెం) : భారత కమ్యూనిస్టు పార్టీ గంపలగూడెం మండల పార్టీ కార్యదర్శి ఉన్నం సాంబశివరావు కుంటుంబాన్ని సీపీఐ నాయకులు పరామర్శించారు. ఆయన కుమారుడు ఉన్నం రమేష్ చౌదరి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై విజయవాడలో మృతి చెందిన విషయం తెలుసుకొని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ సోమవారం సొబ్బాల లో ఉన్న సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకొని చనిపోయిన రమేష్ చౌదరి భార్యను ఓదార్చారు. పార్టీ అన్ని వేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని బాధపడవద్దని ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మేకల హేమలత. దారెల్లి పుల్లయ్య గ్రామానికి చెందిన అనేక మంది పెద్దలు సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు

అక్రమ మద్యం నిల్వలను గుర్తించండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నోడల్ డిప్యూటీ కమీషనర్ ఎం.శంకరయ్య సోమవారం ఆకస్మిక తనికీలు చేసారు. రికార్డులను మరియు కేసుల పురోగతిని పరిశీలించారు. ఎన్నికల నేపధ్యంలో మద్యంను అక్రమంగా భారీ ఎత్తున నిల్వవుంచే అవకాశం వుందని కావున అక్రమ మద్యం నిల్వలను గుర్తించి, వాటిని నిల్వచేసే మరియు ఓటర్లకు పంపిణి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందికి సూచించారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తం గా వుంటూ నాటు సారాయి, మాదక ద్రవ్యములు అక్రమ మద్యంకు సంబంధించిన నేరాలను పూర్తి స్థాయిలో అరికట్టాలని అయన సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠరెడ్డి మరియు ఎస్.ఐ. జి.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నైతిక బాధ్యతగా మే 13న ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. అమరావతి యోగా, ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఉచిత వేసవి ప్రత్యేక యోగా తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్)లో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడి దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో విస్తృత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇప్పుడు ఓటరుకు సమస్త సమాచారంతో క్యూఆర్ కోడ్ ఓటర్ ఇన్ఫరేషన్ స్లిప్ అందించడం జరుగుతుందని, ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరాలను మ్యాప్ సహాయంతో తేలిగ్గా తెలుసుకునేందుకు ఈ స్లిప్ ద్వారా వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, యోగా గురువు అంకాల సత్యనారాయణ, అమరావతి యోగా, ఏరోబిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఎ.లావణ్యకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రథమ స్థానం

విశాలాంధ్ర-వత్సవాయి : సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను ప్రభుత్వ పాఠశాలలు కైవసం చేసుకున్నాయి మండల కేంద్రమైన వత్సవాయి లోని ఎం జె పి పాఠశాలలో 578 మార్కులతో షేక్ ఇస్మాయిల్, వత్సవాయి జడ్పీహెచ్ స్కూల్ జి రాజ్యలక్ష్మి 577 మార్కులతో ఎం కీర్తన భాయి 576 మార్కులతో మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను ఏకంగా కైవశం చేసుకున్నాయి.... ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు మాట్లాడుతూ మండలంలో తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరు పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాయని.. అదేవిధంగా మరొక మూడు పాఠశాలలు స్వల్ప తేడాతో నూరు శాతం ఫలితం సాధించాయని... బాల బాలికలు 525 మంది పరీక్ష రాయగా 509 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు..... ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను మరియు విశిష్ట కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందించారు.

వీరులపాడు మండలంలో బాలికలదే హవా

విశాలాంధ్ర-వీరులపాడు: పదవ తరగతి పరీక్షల ఫలితాలు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలయ్యాయి. వీరులపాడు మండలం లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 418 మంది హాజరవ్వగా 369 మంది ఉత్తీర్ణులయినట్లు మండల ఎంఈఓ కెన్నడీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 87 ఉత్తీర్ణతా శాతం నమోదవ్వగా, ప్రైవేటు పాఠశాలలో 100 ఉత్తీర్ణతా శాతం నమోదయినది. మండలంలో ప్రభుత్వ పాఠశాలకు నుండి ప్రథమ స్థానంలో వెల్లంకి గ్రామ ప్రభుత్వ పాఠశాలకి చెందిన షేక్ షమీనా (567) ప్రథమ స్థానం ,జయంతి పాఠశాలకి చెందిన సరితా(564) ద్వితీయ స్థానం ,వెల్లంకి గ్రామ పాఠశాలకి చెందిన బి.సంతోషిని(558) తృతీయ స్థానం సాధించారు.మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు బాలికలే సాధించటం గమనార్హం.

మండలంలో ప్రథమస్థానంలో నాగలక్ష్మి

విశాలాంధ్ర-కంచికచర్ల: పదవ తరగతి పరీక్షలలో జెడ్పీ హైస్కూల్‌లో అత్యధికంగా ఆత్కూరు హైస్కూల్ కు ఉత్తీర్ణత లో 89 శాతం రాగా మొగులూరు జిల్లా పరిషత్ హై స్కూలుకు అత్యల్పంగా 64% వచ్చినట్లు ఎంఈఓ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు మండలంలోని మొదటి స్థానంలో పెండ్యాల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి వి నాగలక్ష్మి కి 554/600 వచ్చినట్లు ఎంఈఓ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్స్ లో అత్యధికంగా మార్కులు పొందిన నాగలక్ష్మి కి అభినందనలు తెలిపారు. మండలంలో మొత్తం ఏడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల లు ఉండగా జడ్పీహెచ్ఎస్ కంచికచర్ల పాఠశాల నుండి 126 మంది విద్యార్థి పరీక్షలు వ్రాయగా 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరిటాల జడ్.పి.హెచ్.ఎస్ నుండి 59 మంది పరీక్షలు వ్రాయగా 47 మంది ఉత్తీర్ణు లయ్యారు.

శ్రీ చైతన్యస్కూల్ ప్రభంజనం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పెనుగంచిప్రోలులోని శ్రీ చైతన్య ప్రభంజనం సృష్టించింది. స్కూల్ టాపర్ 589 షేక్. మునాఫ్ మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు. 585 దాటిన విద్యార్థులు 5 మంది,580 దాటిన విద్యార్థులు 8 మంది,550 మార్కులు దాటి 15 మంది,500 మార్కులు దాటిన వారు 88 మంది పాసయ్యారు. శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు మొత్తం 114 మంది పదో తరగతి పరీక్షలు రాశారు,వీరిలో 113 మంది పాసయ్యారు. విద్యార్థుల యావరేజ్ మార్క్స్ 516.6,పదవ తరగతి ఫలితాల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో స్వీట్లు పంచుకొని శ్రీ చైతన్య స్కూల్ ముందు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు, శ్రీ చైతన్య విద్యార్థులకు ఎదురులేదని ఫలితాలు ఏదైనా శ్రీ చైతన్య టాప్ అని ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తెలిపారు. జగ్గయ్యపేట సర్కిల్లో పదోతరగతి ఫలితాలలో బెస్ట్ యావరేజ్ కూడా శ్రీ చైతన్య స్కూల్ అన్నారు.

38 మంది నామినేషన్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో 4వ రోజున మొత్తం 38 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా అందులో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 6 నామినేషన్లు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 32 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మే 13న నిర్వహించనున్న పార్లమెంటు, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గా నికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా సయ్యద్ కమురున్నీసా, ఆల్ ఇండియా జైహింద్ పార్టీ అభ్యర్థిగా ఎన్.దశరథ రామిరెడ్డి, ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా సీహెచ్.గంగాధర్‌గాంధీ, వైసీపీ అభ్యర్థులుగా కేసినేని శ్రీనివాస్, కేసినేని శ్వేత చౌదరి ఒక్కొక్క సెట్టు, స్వతంత్ర అభ్యర్థిగా డీ.మల్లికార్జునరావు ఒక సెట్టు నామినేషన్‌ను దాఖలు చేసినట్లు తెలిపారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా మోహన ప్రసాద్, బీఎస్పీ అభ్యర్థిగా మద్దిరాల వినోద్‌కుమార్, వైసీపీ అభ్యర్థిగా రేష్మ మహమూద్, స్వతంత్ర అభ్యర్థులుగా శ్రీరామ్, నాగమల్లేశ్వరరావు, ఈట్ల భవాని, పొప్పూరి అశోక్ ఒక్కొక్క సెట్టు నామినేషన్‌ను సమర్పించారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా వెలంపల్లి శ్రీనివాసరావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా కె.శివశంకర్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా శ్రీధర దక్షిణామూర్తి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థిగా జి.ఫణిరాజ్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం.ప్రశాంత్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా బొప్పన రాఘవేంద్రరావు, డి.సుభాషిణి ఒక్కొక్క సెట్టు నామినేషన్‌ను సమర్పించినట్లు తెలిపారు. విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా కోగంటి సుధీర 2 సెట్లు నామినేషన్లను, స్టూడెంట్ యునైటెడ్ ఫర్ నేషన్ అభ్యర్థిగా జి.వెంక టరెడ్డి, టీడీపీ అభ్యర్థులుగా గద్దె రామోహన్, గద్దె అనూరధ, తెలుగు రాజాధికార సమితి పార్టీ అభ్యర్థిగా వై.వినయ్‌కుమార్ తంబి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జె.అనీల్‌కుమార్ ఒక్కొక్క సెట్టు నామినేషన్లు వేశారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బొర్రా కిరణ్, అక్కల నాగేంద్ర ప్రసాద్, ఒక్కొక్క సెట్టు, టీడీపీ అభ్యర్థులుగా వసంత వెంకటకృష్ణప్రసాద్ 2 సెట్లు, వసంత శిరీష, వెమూలపల్లి వృధ్వీ ఒక్కొక్క సెట్టు నామినేషన్‌ను సమర్పించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా తంగిరాల సౌమ్య ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జనవాహిని అభ్యర్థిగా బి.నాగరాజు, టీడీపీ అభ్యర్థి కొలికలపూడి శ్రీనివాసరావు ఒక్కొక్క సెట్టు నామినేషన్ దాఖలు చేసిన్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా సామినేని విమల, స్వతంత్ర అభ్యర్థులుగా జె.అహరోన్, యం.ఫాన్సిస్, ఐ.వెంకటేశ్వర్లు, ఒక్కొక్క సెట్టు , జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా కె.మధు 4 సెట్లు నామినేషన్ దాఖలు చేసిన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ ఆయిల్ సేల్స్ అధికారి కె.వరప్రసాద్ అన్నారు.అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఆయిల్ పైలెట్ సర్వీస్ స్టేషన్ ప్రాంగణంలో వినియోగదారులకు మొక్కలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి మట్టికి అవినాభవ సంబంధం ఉందన్నారు.ప్రాణకోటి మనుగడకు ఆధారం భూమి అటువంటి పుడమిని కలుషితం చేసుకుంటే భవిష్యత్తు నాశనం చేసుకున్నట్లే ఇప్పటికైన మేల్కొని ఉడమి తల్లిని కాపాడుకుందాం అని పిలుపు నిచ్చారు.పైలెట్ సర్వీస్ స్టేషన్ యజమాని ఎమ్‌వివి సత్యనారాయణ మాట్లాడుతూ సముద్ర కాలుష్యం,జంతువుల పరిరక్షణ,విద్యుత్ పొదుపు, మృతిక కాలుష్యం వంటి ఎన్నో సమస్యలను ధరిత్రి దినోత్సవం ప్రజల దృష్టికి తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. మెరుగైన రేపటి సమాజం కోసం చిన్న సాయంగా తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ కె.వెంకటప్పయ్య, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా విజయవాడ భవానిపురం ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామకపు ఆదేశాలు జారీ చేశారు. ఆకుల శ్రీనివాస్ 35 ఏళ్ల రాజకీయ జీవితంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేసి ఆయన ముఖ్య అనుయాయుల్లో ఒకరిగా నిలిచారు.గతంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో అనేక ఉద్యమాల్లో ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆకుల శ్రీనివాస్ అనేక ఉద్యమాలు నిర్వహించారు. కాగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకు వెళు తున్నట్లు చెప్పారు.

'యోగా'తో సర్వ రోగాలు నివారణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మానవ శక్తులన్నింటినీ ఏకంచేసి సామాజిక స్థితి చేకూర్చి ఏకాగ్రతతో అసలైన శక్తిని సాధించే యోగా సర్వ రోగాలకు ఖర్చులేని చికిత్స అని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అమరావతి యోగా మరియు యోరోబిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక ఐజీఎం స్టేడియంలో నిర్వహించే వేసవి ప్రత్యేక యోగా తరగతులను కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండే యోగా ఆసనాలకు ఎంతో ప్రాముఖ్యతుందన్నారు. ఆరోగ్యకర జీవితానికి శరీరం, మనస్సు మధ్య సమతుల్యానికి యోగా దొహద పడుతుందని, మన దేశం ప్రపంచ మానవాలికి ఇచ్చిన గొప్ప కానుక యోగా అన్నారు. అమరావతి యోగా మరియు యోరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2017 నుండి అసోసియేషన్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఏటా 2 వేల మందికిపైగా ఉచిత యోగా శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. డీసీపీ హరికృష్ణ మాట్లాడుతూ మనస్సు, ప్రశాంతత, బుద్ధి తేజోవంతానికి యోగాను అచరించడం ద్వారా శారీరక, మానసిక రోగాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యోగా విద్యను పట్టణ ప్రాంతాల ప్రజలే అచరిస్తున్నారని, గ్రామీణ ప్రజలకు కూడా యోగా పట్ల ఆసక్తి కల్పించి వారికి యోగా శిక్షణ అందించాలన్నారు. అనతరం కలెక్టర్ యోగా గురువు అంకాల సత్యానారాయణ పర్యవేక్షణలో విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఇనస్పెక్టర్ కాశీ విశ్వనాథ్, అమరావతి యోగా మరియు యోరోబిక్స్ అసోసియేషన్ కోశాధికారి లావణ్యకుమార్, అర్గనైజింగ్ సెక్రటరి ప్రశాంత్‌కుమార్, కార్యవర్గ సభ్యులు బాజి, ప్రసాద్, నాయుడు, లీల, శ్రీనివాసరావు, సిరాజ్, యోగా విద్యార్థులు పాల్గొన్నారు.

వెలంపల్లికి కంటి గాయం పెద్ద డ్రామా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : వెలంపల్లికి కంటి గాయం పెద్ద డ్రామా అని సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బొండా ఉమా విమర్శ చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో సానుభూతి కోసమే వెలంపల్లి గులకాయి డ్రామా అడుతున్నారని అన్నారు. కంటి గాయం పై అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటన పై లోతైనా విచారణ జరగాలన్నారు. ఎల్వీ ప్రసాద్ కింటి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి నిజనిర్ధారణ చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో ప్రజల్లో సానుభూతి కోసం కంటి గాయంతో తిరుగుతున్నారన్నారు. వెలంపల్లి పై రాష్ట్ర ఎన్నికల అధికారి, లేదా కేంద్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. జరగని దాడిని జరిగినట్టు ప్రజలను నమ్మించి డ్రామాలాడిన వెలంపల్లి నామినేషన్ తక్షణమే ఎన్నికల సంఘం తిరస్కరించాలన్నారు. ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్న వెలంపల్లి రిటర్నింగ్ అధికారి కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సౌమ్య నామినేషన్‌కు కార్యకర్తల భారీ ర్యాలీ

విశాలాంధ్ర- కంచికచర్ల: ఎన్డీఏ బలపరిచిన కూటమి అభ్యర్థి ని తంగిరాల సౌమ్య నామినేషన్ దాఖలు చేయు ప్రక్రియ లో భాగంగా కంచిక చర్ల పట్టణం పసుపు మయంగా మారిందని చెప్పవచ్చు చుట్టుపక్కల పలు గ్రామాల తెదేపా జనసేన కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీలతో కంచికచర్ల పట్టణానికి తరలివచ్చారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన తేదేపా జనసేన బిజెపి కార్యకర్త నాయకులకు స్థానిక నెహ్రూ సెంటర్ నందు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచికచర్ల లోని అరుంధతి కాలనీ, పెండ్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించిన బైక్ అండ్ బుల్లెట్ ర్యాలీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ర్యాలీలో కోగంటి బాబు, నన్నపనేని లక్ష్మీనారాయణ, గుత్త రత్నం, గుర్రం రామకృష్ణ,తాడపనేని లక్ష్మణరావు,గోగినేని అమర్నాథ్,గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, అల్లాడి కోటేశ్వరరావు, నన్నపనేని సీతారామ రాజు,నన్నపనేని సాంబశివరావు,మాగంటి అబ్బాయి, నెమలిపురి గాంధీ,తోట ఓంకార్, నాయనా సతీష్,మాగంటి బాబు ,మాగంటి చిన్న పుల్లారావు,డాక్టర్ వీరస్వామి, పరిటాల శివకుమార్,నన్నపనేని బాబు, శేషం కనకరత్నం, నగరికంటి ఏసోబు,కొండూరు శరత్ కుమార్, తోటకూరదుర్గ,నల్ల నాగుల అరుణ, పఠాన్బాజీఖాన్, కేబుల్ ప్రసాద్, ఇమ్రాన్,నాగవరపు స్వామి, తోట మల్లేశ్వరరావు,బుద్ది సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో నందిగామ చేరారు.

CHANGE OF NAME

I, **LAKSHMI KEERTHI** (Old Name), W/o. **TAMMANA VENKATA SIVA SUJEETH KUMAR**, Resident of Door No.9-76-32, K T Road, Kothapeta, Vijayawada (Urban), Krishna District - 520001, Andhra Pradesh. I have changed my name as **UMMA VENKATA LAKSHMI KEERTHI** (New Name) W/o. **TAMMANA VENKATA SIVA SUJEETH KUMAR**. Hereafter my name is known as **UMMA VENKATA LAKSHMI KEERTHI** (New Name) W/o. **TAMMANA VENKATA SIVA SUJEETH KUMAR**.

పబ్లిక్ నోటీస్

నాకు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ సిటీ, కేదారేశ్వరపేట లోపలి భాగం ఖుద్దూస్ నగర్‌లో చ.గ.**50.0**లు గల స్థలము అందలి ఆర్.సి.సి బిల్డింగ్‌ను **సిద్ధ అంబికా క్రిష్టన్** నుండి విక్రయం పొందియున్నాను.
సదరు షెడ్యూల్డ్ ప్రాపర్టీ **షేక్ దావుద్ తండ్రి ఖాశీం** నుండి **సిద్ధ అంబికా క్రిష్టన్, భర్త : అనంతయన్ కృష్ణన్** రిజిష్టర్డ్ **దాక్యుమెంట్ నెం. 244/1994, తేది : 27-01-1994**న పొందియున్న సదరు డాక్యుమెంట్ నేను **డి.02-04-2024**న ఫోటోస్టాట్ నిమిత్తం నా యొక్క బైక్ లో పెట్టుకుని వెళుతుండగా దాబా కొట్లు రోడ్డు, సింగ్ నగర్ లో ఎక్కడో జారి పడిపోయినవి, అవి ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు పంపడం కానీ లేదా నా ఫోన్ నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

అయూబ్ షేక్
డోర్ నెం. 18-11-30/5,
ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేట,
విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా
సెల్ : 9948332211

చంద్రబాబు కంటే 3 రెట్లు జగన్ అభివృద్ధి చేశారు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీ పేట: రాష్ట్రాన్ని చంద్రబాబు కంటే 3 రెట్లు జగన్ అభివృద్ధి చేశారని వైసీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని నాని తెలిపారు. జగన్ హయంలో రాష్ట్ర ప్రజల స్థూల ఆదాయం పెరిగిందన్నారు. విజయవాడలో పార్లమెంట్ లో 7 సీట్లు, ఎంపీ సీటు వైసీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. బెజవాడకు చంద్రబాబు రూ.100 కోట్లు కూడా అభివృద్ధి కోసం ఇవ్వలేదని ఆరోపించారు. అమరావతిని రియల్ ఎస్టేట్ గా మార్చి అమ్ముకోవటం కోసం విజయవాడ, గుంటూరులను చంద్రబాబు నాశనం చేశారని దుయ్యబట్టారు. 2 జిల్లాల్లో గ్రీన్ బెల్ట్ పెట్టి ప్రజలను చంద్రబాబు మోసం చేశాడన్నారు. అమరావతి రియల్ ఎస్టేట్ సంస్థ.. అమరావతి అనేది ఒక పెద్ద స్కాం.. విజయవాడ, గుంటూరు జిల్లాలకు చంద్రబాబు ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంస్కరణలు చేస్తున్నారని.. రాష్ట్రంలో పేదల కోసం ఏం చేయాలో అన్నీ చేస్తున్నారని కేశినేని నాని తెలిపారు. రూ.18 వేల కోట్లు హెల్త్ మీద జగన్ ఖర్చుపెట్టారన్నారు

నేటి నుంచి 365 రోజులు అఖండ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : గుంటూరు జిల్లా పెనుమాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్ర ప్రాంగణంలో మంగళవారం నుంచి 365 రోజులు అఖండ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దివ్య క్షేత్రము కార్యదర్శి దూపు గుంట్ల శ్రీనివాసరావు తెలిపారు. లోక కళ్యాణార్థం కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. బందర్ రోడ్ లోని ఒక హెూటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖండ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్రం కార్యదర్శి దూపుగుంట్ల శ్రీనివాసరావు, చైర్మన్ మాజేటి వెంకట దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ చైత్రమాస పౌర్ణమి నుంచి 365 రోజులపాటు తమ దివ్య క్షేత్ర ప్రాంగణంలో అఖండ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 23వ తేదీ ఉదయం ఏడు గంటలకు హనుమత్ వైభవ శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహిస్తామని భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. ఉదయం 8 గంటలకు శ్రీ హనుమత్ విగ్రహ స్థాపన కార్యక్రమం 8:30 గంటలకు హనుమత్ ఇష్టి కార్యక్రమం జరుగుతుందని వివరించారు అనంతరం బ్రహ్మశ్రీ ఎమ్మెస్ శ్రీనివాస్ భక్తులతో హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వివరించారు. ఇంతవరకు ఇలాంటి కార్యక్రమాన్ని ఎవరు నిర్వహించలేదని శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్రంలో ప్రప్రథమంగా హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విలేకరుల సమావేశంలో కార్యసిద్ధి హనుమాన్ మందిర నిర్వహణ కమిటీ చైర్మన్ తాడికొండ శ్రీనివాసరావు, శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్రం ఉపాధ్యక్షులు ఘట్టా ధన ప్రసాదరావు, కోశాధికారి శ్రీరెడ్డి ఉమామహేశ్వర గుప్తా, సూర్య ప్రకాశరావు, మురళి రావు భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు

జగనన్నను మరొకసారి ఆశీర్వదించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనను మరోసారి ముఖ్యమంత్రి చేసి ఆశీర్వదించాలని మాల మహానాడు (పివిరావు) జాతీయ అధ్యక్షులు నత్తా యోనారాజు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 24న తూర్పు నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా దేవినేని అవినాష్ నామినేషన్ వేయబోతున్నారని ఈ కార్యక్రమంలో మాలలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం రామలింగేశ్వర నగర్ నుండి బయలుదేరి న్యూబ్రిడ్జి,పోస్ ఆఫీస్,రాణిగారి తోట,ఎం హెూటల్,సత్యం గారి హెూటల్,డిసిఎమ్ మీదుగా ర్యాలీ ఉంటుందన్నారు.మంచి జరిగితేనే ఓటు వేయమని జగన్ అడుగుతున్నారు అందుకే వైసిపి పాలన మరలా రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి 5 సం.లు పాలు అనేక ఇబ్బందులు వచ్చినా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దేశంలో ఎక్కడా లేదన్నారు.అనాడు చంద్రబాబు పాలనలో దళితులుపై కొనసాగించిన అరాచకాలను మరువగలమా అన్నారు. రానున్న ఎన్నికల్లో కుడా రాష్ట్రంలో జగన్ పాలన కావలి అని ప్రజలు ఎప్పుడో సిద్ధం అయ్యారని అందుకే జగన్ సిద్ధం సభలకు వస్తున్న ప్రజాధారనే నిదర్శనం అన్నారు. అవినాష్ నామినేషన్ విజయవంతం చేయటమే కాకుండా అత్యధిక మెజార్టీతో విజయం సాధించబోతున్నారన్నారు.

డాక్టర్ కొల్లూరి చిన్నాకు సేవ భూషణ్ జాతీయ అవార్డు

విశాలాంధ్ర-పెడన : అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) సేవా భూషణ్ జాతీయ అవార్డు సోమవారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డా. సురభి శ్రీధర్ వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు అందజేశారు. దీనిలో భాగంగా "సేవా" రంగంలో గత "నాలుగు దశాబ్దాల" నుండి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి నిస్వార్థ సేవలు అందించిన డా. కొల్లూరి చిన్నా కు ఈ అవార్డును గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఏసీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఉగాది పురస్కారాలు, జాతీయ అవార్డులు కార్యక్రమంలో సేవా భూషణ్ జాతీయ అవార్డు ను అందజేశారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్. దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు సేవా భూషణ్ జాతీయ అవార్డు ను అందజేశారు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దపేట్ శంకర్, నక్షత్ర ఇన్ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్లు చిర్రా రాజు, అనిల్ సింగరేణి కాలరీస్ ఆర్ జీ వన్ జీఎం చింతల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఖాజాపురం రాజేందర్ తదితరులు డా. కొల్లూరి చిన్నాను ఘనంగా సత్కరించారు.

కూటమి అభ్యర్థి తాతయ్య గెలుపు కోరుతూ ప్రచారం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని 18 వ వార్డులో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు టీడీపీ, బిజెపి, జనసేన కూటమి నుండి యంయల్ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.దీనిలో భాగంగా ప్రతి ఇంటికి తెదేపా కరపత్రాలను పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకి ఓటు వేసి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని గెలిపించాలని వార్డులో ప్రతి ఒక్కరిని కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ నాయకులు సంగెపు బుజ్జిబాబు,గోంగూర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి భారీ స్కాం ... విజయవాడ, గుంటూరు జిల్లా ప్రజలను చంద్రబాబు మోసం చేశాడు

నామినేషన్ దాఖలు చేసిన విజయవాడ ఎంపీ వైసీపీ అభ్యర్థి కేశినేని నాని

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైసీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని) నామినేషన్ దఖలు చేశారు. అంతకముందు కుటుంబ సమేతంగా కెనాల్‌రోడ్డులోని వినాయక గుడిలో ప్రత్యేక పూజలు అనంతరం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. నాని ర్యాలీలో ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, షేక్.ఆసీఫ్, స్వామిదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ చంద్రబాబు కంటే 3 రేట్లు జగన్ అభివృద్ధి చేశారని తెలిపారు. జగన్ హయంలో రాష్ట్ర ప్రజల స్థూల ఆదాయం పెరిగింది. విజయవాడ పార్లమెంట్‌లో 7 సీట్లు, ఎంపీ సీటు వైసీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అమరావతిని రియల్ ఎస్టేట్‌గా మార్చి అమ్ముకోవటం కోసం విజయవాడ, గుంటూరులన చంద్రబాబు నాశనం చేశారని ఆరోపించారు. రెండు జిల్లాలో గ్రీన్ బెల్ట్ పెట్టి ప్రజలను చంద్రబాబు మోసం చేశాడన్నారు. అమరావతి రియల్ ఎస్టేట్ సంస్థ అమరావతి అనేది ఒక పెద్ద స్కాం. విజయవాడ, గుంటూరు జిల్లాలకు చంద్రబాబు ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేదల కోసం ఏం చేయాల్లో అన్నీ చేస్తున్నారని కేశినేని నాని తెలిపారు. చంద్రబాబు వందల హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

కాంగ్రెస్ నుండి టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : జగన్ నిరంకుశ పాలన అంతం కావాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని జాతీయ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమలశెట్టి ఆదికిరణ్ అన్నారు. సోమవారం కొల్లు రవీంద్ర సమక్షంలో టిడిపి తీర్థం తీసుకున్న ఆయన మాట్లాడుతూ, సైకో పోవాలంటే సైకిల్ రావాలి అన్న నినాదానికి ఆకర్షితులై అనేకమంది తెలుగుదేశంలోకి వస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ వైసీపీకి ప్రత్యామ్నాయం కాక పోవడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అన్న లక్ష్యంతో కాపులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతిస్తున్నారని, ఈ ఎన్నికల్లో సైకిల్ కి ఓటు వేసి చంద్రబాబును సీఎం చేసే లక్ష్యం తో పనిచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కాపు సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి ఆ తర్వాత వైసీపీకి మద్దతిస్తుందని ప్రస్తుతం వైసీపీ నాయకుల అకృత్యాలను ఆపే దిశగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లు రొండికృష్ణయాదవ్, గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

43 రోజులే గడువు సిద్ధంగా ఉండు : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ఎమ్మెల్యే కోడాలి నాని పార్టీకి చెందిన బిసి, ఎస్సీ నాయకులు టిడిపిలో చేరి వైసీపికి బిగ్ షాక్ ఇచ్చారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో వైసీపీ గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు దారం నరసింహారావు, వైసిపి ఎస్సీ నాయకుడు కాటూరి జాన్‌శ్యామ్యేల్ బిసి నాయకుడు కర్నాటి రాంబాబులకు మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్యన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడకు పట్టిన శని లాంటి నిన్ను వదిలించుకునేందుకు ప్రజలతో పాటు నీ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. నీవు ఎస్సీల విషయంలో అంబేద్కర్ విగ్రహం నెహ్రూచౌక్‌లో పెడ్డుతున్నట్లు నాటకలు అడలేదన్నారు. బిసిలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానాని మోసం చేయలేదన్నారు. నేను గుడివాడకు ఎమ్మెల్యే అయిన అనతరం గుడివాడ నడ్డిబోడ్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానన్నారు. గుడివాడ పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో బీసీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని హామీ ఇస్తున్నన్నారు. నీ మాయ మాటాలు ఇంక అయితే 43 రోజులు మాత్రమే తర్వత వచ్చే టిడిపి ప్రభుత్వంలో నీ చేత ఇబ్బందులు పడిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్య చౌదరి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి దిక్సూచి : సింహాద్రి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరల రెండోసారి జగన్ను సీఎం చేస్తాయని మచిలీపట్నం వైసీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కృష్ణా జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ డీకే బాలాజీకి తన నామినేషన్ పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలు మరువలేదని, ముఖ్యంగా పేద మధ్యతరగతి వర్గాల వారికి అందించిన రైతు భరోసా, వాహన మిత్ర, చేయూత, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల వల్ల అటు విద్యలోనూ, ఇటు అభివృద్ధిలోనూ, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందిందని, వారి ఆదరణతో వారి అభిమానాన్ని రెండవసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా నిరూపించుకుంటారని అన్నారు. వైద్య రంగంలో ఉన్న తాను కూడా జగన్ విప్లవత్మక నిర్ణయాల పట్ల ఆకర్షితుడైన నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని, ఇక్కడి ప్రజలు చూపుతున్న ఆదరణ మరచిపోలేనిదని, ఈసారి కూడా కచ్చితంగా వైసిపి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అట్టహాసంగా మచిలీపట్నం తరలివెళ్ళిన వైసిపి నేతలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ రావు నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 6 మండలాల నుండి వైసిపి నేతలు పెద్ద ఎత్తున అట్టహాసంగా తరలివెళ్ళారు. సోమవారం డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యులతో తన స్వగృహం నుండి నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరగా శాసనసభ్యులు, అవనిగడ్డ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాలకు చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున డాక్టర్ సింహాద్రి ఇంటికి తరలిరాగా మోపిదేవి, చల్లపల్లి, ఘంటశాల మండలాలకు చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున చల్లపల్లికి చేరుకుని స్వాగతం పలికారు. మొత్తం మీద నియోజకవర్గంలోని 6 మండలాల నుండి చంద్రశేఖర్ రావు నామినేషన్ కార్యక్రమానికి అట్టహాసంగా పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.

విద్యార్థుల కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ తమ విశేష ప్రతిభతో పాఠశాలలకు బ్రాండ్ ఇమేజ్ కొనసాగిస్తున్న విద్యార్థుల కృషి ప్రశంస నీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో చల్లపల్లి మండలంలో ప్రథమ స్థానం సాధించిన షహనాజ్ బేగం(566/600)ను సురేష్ బాబు ఇంటికి వెళ్లి అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సరైన లక్ష్యం,శ్రమించే తత్వం ఉంటే ఏ పాఠశాలలో చదివినా ప్రతిభను చాటుకోవడానికి హద్దులు ఉండవని షెహనాజ్ బేగం రుజువు చేసిందన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ స్కూళ్లలో విద్యార్థులు సాధించే మార్కులను ఎలాంటి ఫీజులు లేకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివి కూడా ఆ స్థాయి మార్కులు సాధించవచ్చని మరియొక సారి నిరూపితమైందన్నారు. షహనాజ్ బేగం లాంటి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల ఘనతను చాటే నిజమైన స్టార్ క్యాంపెయినియర్ లు అని సురేష్ బాబు కొనియాడారు. ఈకార్యక్రమంలో నేతలు చింతల శ్రీనివాస్, విద్యార్థిని తల్లిదండ్రులు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కారకంపాడులో శివాలయం నిర్మాణానికి భూమి పూజ.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి పంచాయతీ శివారు కారకంపాడు గ్రామంలో శివాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మచిలీపట్నం పార్లమెంటు మాజీ సభ్యులు, దివంగత కొలుసుపెదరెడ్డయ్య అందించిన స్థలంలో సొంత నిధులతో (మచిలీపట్నం రోడ్డులో) దేవాలయ నిర్మాణానికి వేద పండితులమంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల నడుమ కృష్ణాజిల్లా పెనమలూరు శాసనసభ్యులు, ఏలూరు జిల్లా నూజివీడు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోదరుడు కొలుసు కృష్ణకాంత్, దీప్తి దంపతులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసేందుకు సౌమ్య ర్యాలీ

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ జన సందోహంతో సోమవారం నామినేషన్ వేసేందుకు తన నివాసం నుంచి బయలు దేరి తంగిరాల ప్రభాకర రావు స్మారకఘాట్ వద్ద నివాళులు అర్పించి తన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల తో కలిసి రైతుపేట పార్టీకార్యాలయం నుండి అశేష జనవాహిని,కూటమి శ్రేణులు, వందలాది బైకులతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కంచికచర్ల,గొట్టిముక్కల, పరిటాల చుట్టుపక్కల అన్ని గ్రామాల నుండి భారీ జన సందోహంతో రోడ్లన్నీ పసుపు మాయమై, వేలాది జన సందోహంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, నెట్టెం రఘురామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి చేయించిన బొండ ఉమాను వదిలేదు లేదు

- ఎన్నికల్లో ఓడించి తీరుతా
- నామినేషన్ దాఖలు చేసిన సెంట్రల్ వైసీపీ అభ్యర్థి వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణపురం శివాజీ కేఫ్ వద్ద నుంచి గాంధీనగర్ ఏలూరు రోడ్డు మీదుగా కంట్రోల్ రూమ్ వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, సెంట్రల్ నియోజకవర్గ ప్రజలతో కలిసి అంగరంగ వైభవంగా పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ వేలాది మంది ప్రజలు నన్ను ఆశీర్వదించారని, ఈ రోజే విజయడంకా మోగించినట్లు ఉందన్నారు. బోండా ఉమా నామినేషన్ వెయ్యడానికి ప్రజలు లేరన్నారు.తను తన కొడుకుతో వెళ్లి నామినేషన్ వేసారన్నారు.సీఎం జగన్ పై దాడి చేయించిన బొండ ఉమాను వదిలేదని అన్నారు. ఎన్నికల్లో ఉమా ఓడించి తీరుతామన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో కబ్జాలకు, గుండాయిజానికి ఉమా కేరాఫ్ అడ్రస్ అని, ఓటు ద్వారా ప్రజలు ఉమాకు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహూల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్ అవుతూ శైలజారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతిలో త్రివేణి విజయకేతనం

విశాలాంధ్ర - గుడివాడ : పదివ తరగతి పరీక్షలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రభజనం కోనసాగిందని పరీక్షలు రాసిన 76 మందిలో 68 మంది ప్రథమ శ్రేణి, 5గురు ద్వితీయశ్రేణిలో 3గురు తృతీశ్రేణిలో నూటికి నూర శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు అబ్దుల్ షమైజ్‌కు 586, జి,లిఖితకు 581, జి.వెంకటఅజయ్‌కు 582, వి.మోహన్‌వెంకటసాయికు 576, ఆర్.యశశ్రీకు 573, సాధించినట్లు అయన తెలిపారు.

వికాస్‌రేయిన్‌బో

పదివ తరగతి పరీక్షలలో వికాస్ రేయిన్‌బో స్కూల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పుట్టి రామచంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి కె.వైష్ణవి 552 ప్రథమ శ్రేణి, సాధించి పరీక్షలలో నూటికి నూర శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

విద్యావికాస్‌లో

పదివ తరగతి పరీక్షలలో విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విజయదుందుభిని కోనసాగిందని పరీక్షలు రాసిన నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు 574లతో మహ్మమద్ హుస్సేన్, 572 మార్కులలో చెన్ను వైష్ణవి, 571లతో పెద్దిబోయిన గీతికలు సాధించినట్లు అయన తెలిపారు.

విద్యాలయ

పదో తరగతి ఫలితాలలో స్థానిక విద్యాలయ పబ్లిక్ స్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించిందని విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకట విజయభాస్కర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హాజరైన 95 మందిలో 28 మందికి 500పై బడి మార్కులు, 83 మంది ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించటం గర్వకారణమన్నారు. విద్యార్థిని మాటూరు కావ్యశ్రీ 573 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థాయిలో నిలిచిందని తెలిపారు.

మొవ్వమండలంలో జనసేన ఎంపీ అభ్యర్థి తరఫున ప్రచారం



విశాలాంధ్ర-కూచిపూడి : వచ్చేనెల 13వ తారీకు జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి, తెలుగుదేశం పార్టీ బలపరిచి జనసేన పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరి కుమారుడు అరుణ్ కుమార్ మొవ్వలో సోమవారం ప్రచార నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, కేంద్రం నుంచి నిధులు తెచ్చి పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నా ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి గ్లాసు గుర్తుపై, పామర్రు నియోజకవర్గం కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర, నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, గుమ్మడి ప్రసాదు, తదితర టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.